RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MANA SAKSHI GONTHUKA TELUGU PAPER

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి69 పేజీలు 04 శనివారం23 ఆగస్ట్2025



## ఆన్‌లైన్ గేమ్స్ నిషేధ

## బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

మన సాక్షి గొంతుక డెస్క్ ఆన్‌లైన్ గేమ్స్‌ని నిషేధిస్తూ పార్లమెంట్ ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టరూపంలోకి వచ్చింది.ఆన్‌లైన్ మనీ గేమింగ్ యాప్‌లన్నిటినీ ఈ చట్టం నిషేధించింది. ఈ మనీ గేమింగ్‌లను ప్రమోట్ చేసిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించడానికి చట్టం అవకాశం కల్పిస్తోంది.అటువంటి ప్లాట్‌ఫారాల తరఫున ప్రచారం చేసిన వారికి సైతం 2 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు, 2025ని రాజ్యసభ గురువారం 26 నిమిషాల్లో ఆమోదించగా అంతకుముందు రోజు లోక్‌సభ కేవలం 7 నిమిషాలలో ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించింది.


## ఆధార్‌కార్డును అంగీకరించాల్సిందే



మన సాక్షి గొంతుక డెస్క్ బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా జాబితాలో పేర్లను కోల్పోయిన వారిలో ఎవరైనా తమ ఆధార్ కార్డును చూపించి తిరిగి ఓటరుగా నమోదు కావచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందిఇప్పటికే పేర్కొన్న 11 డాక్యుమెంట్లతో పాటు ప్రజలను ఓటరు జాబితాలో చేర్చేందుకు ఆధార్ కార్డును పరిగణనలోకి తీసుకోవాల్సిందేనని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని శుక్రవారం ఆదేశించింది

## సుదర్శన్‌రెడ్డి నక్సల్స్ కు మద్దతుదారు

మన సాక్షి గొంతుక డెస్క్ విపక్ష కూటమి ఇండియా ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి 'నక్సలిజం మద్దతుదారు' అంటూ కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఛత్తీసగఢ్‌లో ఒకప్పుడు నక్సలైట్లపై పోరాటానికి నడుంకట్టిన సల్వాజుడుంను నిషేధిస్తూ 2011లో ఆయన ఇచ్చిన తీర్పే దీనికి నిదర్శమన్నారు. సల్వాజుడుంను నిషేధించకపోతే నక్సలిజం 2020 నాటికే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయేదని చెప్పారు





## కొత్త క్రికెట్ స్టేడియాలు

మన సాక్షి గొంతుక డెస్క్ అమరావతి క్రికెట్ స్టేడియంతో పాటుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో క్రికెట్ స్టేడియాలు నిర్మించనున్నట్లు ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ వివరించారు. ప్రస్తుతం మంగళగిరి, మూలపాడు (విజయవాడ), విజయనగరం, విశాఖపట్నం, అనంతపురంలో క్రికెట్ స్టేడియాలు ఉన్నట్లు ఆయన వివరించారు. తొలి విడతలో తిరుపతి, నెల్లూరు, కర్నూలులో పెద్ద స్టేడియాలు నిర్మించనున్నట్లు తెలియజేశారు.

## మఠాన్ని కూల్చవద్దు



మన సాక్షి గొంతుక డెస్క్ తిరుమలలోనిమఠాన్ని కూల్చివేయవద్దని డిమాండ్ చేస్తూ, ఈ నిర్ణయం హథీరాం బావాజీని ఆరాధించే బంజారా భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందని కవిత పేర్కొన్నారు. ఆమె పోస్టులో, భక్తుల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని చంద్రబాబు నాయుడుని కోరారు.హథీరాం బావాజీ మఠం కూల్చివేతతో తమ బతుకుదెరువు పోతుందని అక్కడి వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పురాతన నిర్మాణం కావడంతో అధికారులు కూల్చివేతకు టెండర్లు కూడా పూర్తి చేశారు. ఇలాంటి సమయంలో, కవిత చేసిన విజ్ఞప్తి ఆసక్తికరంగా మారింది.



## ఎన్డీయేలో ఉన్నాం ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతిస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ మీడియాతో చంద్రబాబు మాట్లాడారు."ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. ఆయనకు మా మద్దతు ఉంటుందని చెబుతూ అభినందనలు తెలిపాను. దేశానికి, ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ గౌరవం తీసుకొస్తారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీయేలో తెదేపా ఉంది. ఆ అభ్యర్థికే మా మద్దతు ఉంటుంది. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశం ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోంది. ఎన్డీయేలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం?" అని చంద్రబాబు అన్నారు.

## సీపీఐ అగ్రనేత సురవరం కన్నుమూత

మన సాక్షి గొంతుక డెస్క్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డితుదిశ్వాస విడిచారుగత కొన్నేళ్లుగా సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారని సమాచారం. నేడు పరిస్థితి మరింత విషమించడంతో హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు

## వాట్సాప్‌లో వాయిస్ మెయిల్




మన సాక్షి గొంతుక డెస్క్ ఎవరైనా వాట్సాప్ కాల్ చేసినప్పుడు అటువైపు నుంచి సమాధానం రాకపోతే తక్షణ వాయిస్ మెసేజ్ పంపే ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వాట్సాప్ చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే ఇది ఆండ్రాయిడ్ లేటెస్ట్ బీటా వెర్షన్ 2.25.23.21 వాడుతున్న కొంతమంది యూజర్లకు ఇది అందుబాటులో ఉంది. ప్రముఖ టెక్ న్యూస్ పోర్టల్ డబ్ల్యూఏబీటాఇన్ఫో ప్రకారం, ఏదైనా కాల్ అటెండ్ చేయలేకపోతే కాల్స్ స్క్రీన్ కింద భాగంలో రికార్డ్ వాయిస్ మెసేజ్ ఆప్షన్ వస్తుంది. దానిపై ట్యాప్ చేయగానే యూజర్లు తమ వాయిస్ మెసేజ్ రికార్డు చేసి పంపించే వీలుంటుంది.తిరిగి పదేపదే కాల్స్ చేసే పనిలేకుండా తక్షణం మెసేజ్ పంపించేందుకు ఇది సులభమైన మార్గంగా ఉండనుంది.

# మన సాక్షి
గొంతుక

శనివారం23
ఆగస్ట్2025




## జాతీయ గ్రామీణఉపాధి హామీ
# పథకం పనుల పండగ

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు  జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పండగకార్యక్రమంలో పాల్గొన్న గూడెం గ్రామ కార్యదర్శి బి అశో బొప్ప  శంకర్ ఏఎంసి  డైరెక్టర్ మరియు మాజీ ఎంపిటిసి ఎలాగౌడ్ మరియు కాంగ్రెస్ గ్రామ శాఖ సడిమెల బాలయ్య  యూత్ గ్రామ శాఖ బందెల పరుశురాం మరియు కారోబార్ మండపల్లి అరుణ్ ఫీల్డ్  ఆఫీసర్ అశోక్ రైతులు పద్మ శేఖర్ దంపతులు పాల్గొన్నారు




## ఉత్తమ కార్మికునికి సన్మానం

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు గూడెం గ్రామపంచాయతీ కార్మికుడి సన్మాన కార్యక్రమంలో ఉత్తమ కార్మికుని సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కార్యదర్శి  బి అశోక్ బొప్ప శంకర్ ఏ ఎం సి  డైరెక్టర్ కాంగ్రెస్ గ్రామ శాఖ సడిమెల బాలయ్య మాజీ ఎంపీటీసీ ఎల్లా గౌడ్ యూత్ గ్రామ శాఖ పందెల పరుశురాం ఫీల్డ్ లిఅసిస్టెంట్ అశోక్ కరోబార్ అరుణ్ కుమార్ ఇటీ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది



# అక్రమ అరెస్టులు చేయడమేనా ప్రజాపాలనా

### బీజేపీ భీమరం మండల్ అధ్యక్షులు బోర్లాకుంట శంకర్

మన సాక్షి గొంతుక న్యూస్:మంచిర్యాల జిల్లా భీమారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తలపెట్టిన చలో సాహిబాలయం సేవ్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం భీమారం మండల బీజేపీ నాయకులని పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆరు గ్యారంటీ ల పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ప్రతిపక్ష నాయకులను మాట్లాడకుండా గొంతు నొక్కడమేన ప్రజా పాలన అని భీమరం మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ అన్నారు అరెస్ట్ అయినా వారిలో భీమారం మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్, ప్రధానకార్యదర్శి మడెం శ్రీనివాస్, వేల్పుల రాజేష్ యాదవ్, ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్,బిజెపి నాయకులు ఉన్నారు

### ఎల్ఓసి అందజేసిన మంచిర్యాల డిసిసి
## అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కే, మోహన్ అలాగే హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన టి వెంకటేష్ కి మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఎల్ఓసి అందజేశారు వారు మాట్లాడుతూ మంచిర్యాల ప్రజలకు సేవ చేయడమే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు లక్ష్యమని మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం ఉన్న తాము ఉన్నామని ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వమే ప్రజా పాలన ప్రభుత్వమని డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు.



## పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్
# యూనిఫాం పంపిణీ

### దాతృత్వం చాటిన మాజీ వైస్ యంపిపి ఇల్లెందుల మల్లేశం గౌడ్

మన సాక్షి గొంతుక న్యూస్ /మోటకొండూర్:మోటకొండూర్ మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ  ఉచిత స్పోర్ట్స్ యూనిఫాంలను మాజీ వైస్ యంపిపి ఇల్లెందుల మల్లేశం గౌడ్ తన దాతృత్వం చాటిఅందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుగ్యాల లోకేష్ కుమార్ మాట్లాడుతూ పెద్దమనసుతో ముందుకువచ్చి పాఠశాల విద్యార్థులందరికీ స్పోర్ట్స్ యూనిఫాం సమకూర్చుటకు ఆర్థిక సహకారం అందించిన దాత మోటకొండూర్ మాజీ వైస్ యంపిపి ఇల్లెందుల మల్లేశం గౌడ్ కి పాఠశాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని సమకూర్చడం శుభపరిణామమని,అలాగే విద్యార్థులు కూడా ఈ వసతులను వినియోగించుకుని చదువు పట్ల  మరింత శ్రద్ధ చూపాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో ఏఎపిసి చైర్మన్  సూదగాని బబిత,ఉపాధ్యాయులు నల్లు వెంకటేశ్వర్ రెడ్డి,ఇల్లెందుల నరేందర్ గౌడ్,రేపాల శ్రీదేవి,నీల శ్రీదేవి,మైదం గోవర్ధన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భాజపా జనగామ జిల్లా కార్యదర్శిగా చౌదర్పల్లి సతీష్



మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘణపురం:జనగామ జిల్లా కేంద్రంలోని భాజపా జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని నియమించారు.ఈ కమిటీలో లింఘాల ఘణపురం మండలం మాణిక్యపురం గ్రామానికి చెందిన చౌదర్పల్లి సతీష్ ను జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు,జిల్లా సీనియర్ నాయకులకు మరియు రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందుంటానని అన్నారు.అనంతరం తనతోపాటు నూతన కార్యవర్గంలో నియమితులైన అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.


## మహిళా సంఘం ఎరువుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండల కేంద్రంలో గల ఐకెపి సెంటర్ లో మహిళా సంఘం ఎరువుల కొనుగోలు కేంద్రంను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి  ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళామణులకు పెద్దపీట వేస్తూ ప్రతి పథకంలో వారికి లబ్ధి చేకూరేలా ప్రణాళికలు రూపొందించి%శీ%ది అన్నారుబిఉచిత బస్సు ప్రయాణం మరియు బస్సులకే ఓనర్లను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది మరియు వడ్డీ లేని రుణాలు పెట్రోల్ బంకులు ఉచిత విద్యుత్ 500 కే గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నది కేవలం మన ప్రజా ప్రభుత్వం మాత్రమే అన్నారుఈ కార్యక్రమంలో  ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు ఏఎంసి డైరెక్టర్లు మాజీ ఎంపీటీసీలు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘా మహిళలు అధికారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎరుపుల నరసన్న మృతి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు22జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరుపుల నరసన్న(75) నేడు మృతి ఈ విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి నీవాళ్లు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపిన వారు. అమృత్ కుమార్, మాజీ ఎంపీపీ గోవిందు సవరమ్మ, మాజీ ఉప సర్పంచ్ సికనా మల్దకల్,ఎంపీటీసీ రాముడు, ఎంపీటీసీ తిమ్మప్ప, వాడు నెంబరు కొండపాక ఏసేపులు ఉన్నారు.



# మండలంలోని గ్రామాలకు సాగు నీరు విడుదల

### మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి  సూచన మేరకు బొమ్మకూర్ రిజర్వాయర్ నుండి జనగామ మండలం లో ఉన్న గ్రామాలకు అధికారులతో కలిసి జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ సాగు నీరు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ మండలం లో ఉన్న అన్ని గ్రామాలకు కెనాల్ కాల్వల ద్వారా వచ్చే నీరు ప్రతి గ్రామ రైతులు క్రమ క్రమంగా నీటిని వాడుకోవాలని మరియు నీరుని వృధా చేయకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈ కమలాకర్,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ బానోత్ బన్సి నాయక్,మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు,ఓబుల్ కేశ్వపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్,నికిల్, జయరాం,రమేష్,శ్రీను,నాయకులు బియ్య బీరయ్య,వాటర్ మాన్ కొమురెల్లి,మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పనుల జాతర కార్యక్రమం లో భాగంగా భూమి పూజ చేసిన

మన సాక్షి గొంతిక  గద్వాల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22వ్యవసాయ మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ రాజోలి మండలం పచ్చర్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి పనుల జాత ర కార్యక్రమములో భాగంగా 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం మరియు ఎనిమిది లక్షలతో అంగన్వాడి భవనం పెద్ద దన్వాడలో 20 లక్షలతో పంచాయతీ భవనం భూమి పూజనిర్వహించారు ఈ కార్యక్రమంలో రాజోలి మండల ఎంపీడీవో మరియు ఉన్నతాధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దస్తగిరి జోగులాంబ ఆలయ ధర్మకర్త విశ్వనాథరెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్దారెడ్డి రంగస్వామి రజాక్ భాస్కర్ ఆటో పౌలు  మోజేష్ మోస పెద్ద ధన్వాడ కాంగ్రెస్ నాయకులు యువరాజు ప్రకాష్ యోనా ఎల్లప్ప అలెగ్జాండర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కస్తూరిబా హాస్టల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు

ముస్తాబాద్ మండలంలోని పోతుగల్  హైస్కూల్ నీ మరియు పట్టణంలోని కస్తూర్బా హాస్టల్ లను సందర్శించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముస్తాబాద్ పట్టణంలోని కస్తూర్బా హాస్టల్ లో వస్త్ర గురించి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరా తీసిన కలెక్టర్  ఈ సందర్భంగా యాజమాన్యానికి పలు సూచనలు చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు ఏదైనా ప్రాబ్లమ్స్ ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురండి అని చెప్పారుబి

పోతుగల్ స్కూల్లోని  ఎస్ జి ఎఫ్ గేమ్స్ జరుగుతుండగా అక్కడికి వెళ్లి స్టూడెంట్స్ తో కలిసి వాలీబాల్ గేమ్ ఆడి మరియు స్కూల్ లో వసతుల గురించి ఆరా తీశారు అలాగే పిఈటి లను కలిసి వారితో కాసేపు ముచ్చటించారు పిల్లల పట్ల శ్రద్ధ చూపాలి అని వారికి సూచించారుబి జిల్లా బాస్ నేరుగా పిల్లల వద్దకు వచ్చి వారి అవసరాలను తీర్చుతుండడంతో పేరెంట్స్ మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు ఇట్లాంటి కలెక్టర్ ను మేము ఇప్పటివరకు చూడలేదు వారి సేవలు శభాష్ జిల్లా బాస్ సూపర్ అంటూ కొనియాడారుబి

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మాజీ ఎంపీటీసీలు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ను
# సందర్శించిన ఎమ్మెల్యే

మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల కేంద్రము పర్యటనలో భాగంగా కె.టి దొడ్డి మండలం కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కె.టి దొడ్డి మండల కె.టి దొడ్డి మండలం కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ను ఎమ్మెల్యే సందర్శించిన తరగతి గదిలోని విద్యార్థులు తో మాట్లాడి ఏ విధంగా చదువుకుంటున్నారు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి సమస్యలు ఏమన్నా ఉన్నాయని అడిగి తెలుసుకోవడం జరిగినది అదేవిధంగా మధ్యాహ్నం భోజనము ఎమ్మెల్యే గారు స్థానిక సంస్థల కలెక్టర్ గారు విద్యార్థులు తో కలిసి భోజనం చేశారు.అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం చేస్తూ భోజనం ఎలా పెడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకోవడం జరిగింది. మంచిగా భోజనం రుచికరంగా ఉన్నది ప్రతిరోజు ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యత మైన భోజనము అందించాలని పోషక ఆహారాలతో కూడిన భోజనం పెట్టాలి ప్రిన్సిపాల్ గారికి సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు ఉరుకుందు, చంద్రశేఖర్, యుగంధర్ గౌడ్, వెంకన్న గౌడ్, ఆంజనేయులు నవీన్ రెడ్డి, టీచర్ గోవిందు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పనుల పండగ జాతర
# ప్రారంభించిన ఏళ్ల బాల్రెడ్డి







ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుముస్తాబాద్ మండల కేంద్రంలో మరియు మండలంలోని ఆవునూర్ మరియు కొండాపూర్ గ్రామాల్లో పనుల పండుగ జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అధికారులతో కలిసి మండల పండగ జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూమన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనుల పండుగ కార్యక్రమాన్ని తీసుకోవడం చాలా శుభపరిణామం అందులో భాగంగా మండల కేంద్రంలోని ల్యాండ్ మార్క్ రెస్టారెంట్ వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారుబి పనుల పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కి సంబంధించిన ఎన్నో పనులు చేస్తూ అందులో భాగంగానే కొండాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన మరియు హై స్కూల్ లోని మూత్రశాలల ప్రారంభోత్సవ కార్యక్రమం చేయడం ఆనందంగా ఉంది అన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ తలారి రాణి నర్సింలు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎంపీడీవో లచ్చయ్య స్పెషల్ ఆఫీసర్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారుబి

# వీడిన సహస్రిని హత్య కేసు మిస్టరీ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 22 హైదరాబాద్ కూకట్ పల్లి దయార్ గూడ లో సోమవారం సహస్రని 11 అనే బాలికను హత్య చేసిన కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేసి నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసులో తీవ్రంగా శ్రమించిన ఎస్ఓటి సిసిఎస్ పోలీస్ బృందాలు సుమారు 6 టీములుగా ఏర్పడి దర్యాప్తును చేపట్టారు. సిసి ఫుటేజ్ క్లూస్ ఆధారంగా నిందితుడి పట్టుకున్నారు. దొంగతనం కోసం ఇంట్లోకి చొరబడిన పదో తరగతి చదివే విద్యార్థి సాయి 80 వేల రూపాయలు దొంగిలించాడు. అడ్డుపడిన సహస్ర ను గొంతు నిలిమి గొంతు కోసి కత్తితో పలుమార్లు పొడిచి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. పోలీసుల విచారణలో మొదట తాను క్రికెట్ ఆడేందుకు వచ్చాను అని చెప్పిన సాయి పోలీసుల పూర్తి విచారణ లో నేరం అంగీకరించాడు.బాలిక ఒంటిపై సుమారు 20 కి పైగా చిన్నచిన్న ఘాట్లు ఉన్నాయని పదునైన చిన్నపాటి ఆయుధంతో పొడిచినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.బాలిక మెడపై 14 ఘాట్లు కడుపులో ఆరుగాట్లు ఉన్నట్లు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు.

# చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 22 హైదరాబాద్ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు.శుక్రవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.జనగణలలో కులగణన చేపట్టకుండా గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ఉద్యమాలకు వెరసి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కుల గణన చేపడతామని ప్రకటించిఆర్డినెన్స్ జారీ చేయడమే బీసీల మొదటి విజయమని, అలాగే బీసీల కు రాజ్యాంగబద్ధమైన హక్కులు ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించే వరకు బీసీలు ఉద్యమాలను కొనసాగిస్తూనే ఉండాలని,సూచించారు

## సంతాపూర్‌లో ఘనంగా
# లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

### నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



షాద్ నగర్. మన సాక్షి గొంతుకకేశంపేట మండలం సంతాపూర్ గ్రామ పరిధిలోని శ్రీశ్రీశ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



మాట్లాడుతూ,లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి. ఇలాంటి పవిత్రమైన సందర్భాలలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకం" అని తెలిపారు.కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ఆశీర్వాదం పొందారు.కార్యక్రమంలో సంతాపూర్ మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, పాపిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్, సాజీద్, నరేందర్ రెడ్డి, కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, క్రిష్ణ, రజినీకాంత్ గౌడ్‌తో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.




## కోరుట్ల బాలుర హై స్కూల్ పాఠశాల విద్యార్థులకి షూ
# పంపిణీ చేసిన కృష్ణమోహన్ రావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 22 : కోరుట్ల పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కోరుట్ల ఉపాధ్యాయులు జోగన్పల్లి కృష్ణమోహన్ రావు తమ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం మొక్కలు నాటి ఆరవ తరగతి విద్యార్థులకు పదివేల రూపాయల విలువైన బూట్లు షాక్స్ (షూస్ ,షాక్స్)లను అందజేసి తమ ఉదారతను చాటుకొని విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది.వీరిని పాఠశాల ప్రధా నాచార్యులు ఏ.శ్రీనివాస్ ఉపాధ్యాయులు మోహన్ ప్రసాద్ ,బి.కిషన్, శాస్త్రి,భూమేశ్వర్,భాను,కృష్ణరాజన్ ,కృష్ణమాచారి,ఆశోక్,సైపోద్దీన్,శంకరయ్య, జమున , శాంత కుమారి,ప్రవీణ,శేఖర్,గంగ నర్సయ్య లు అభినందించారు.




# క్షత్రియ సమాజ్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా.

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 22: కోరుట్ల సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (పట్కారి) సంఘం ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నికై ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దొండి నందులాల్, ప్రధాన కార్యదర్శి శికారి గోపికృష్ణ, కోశాధికారి జమన్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్ కార్యవర్గానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శుక్రవారం ఎస్.ఎస్.కె భవనంలో సురభి నవీన్ కుమార్ నూతనంగా ఎన్నికైన సభ్యులకు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి క్షత్రియ సమాజ్ ఉన్నతికి తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం న్యాయవాది బోయిని సత్యం మహేష్ నాగరాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషియన్ లేబర్ ఐడి కార్డుల పంపిణీ ప్రారంభం




శంషాబాద్, ఆగస్టు 23 (ప్రజా గొంతుక):శంషాబాద్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న ఎలక్ట్రీషియన్లకు లేబర్ ఐడీ కార్డుల పంపిణీ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షుడు చిన్న గండు భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఎలక్ట్రీషియన్ లేబర్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలి. భవిష్యత్‌లో కార్మికులకు సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు పొందడానికి ఈ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి" అన్నారు.కార్యక్రమంలో కోనమొల్ల సంజీవ, కె.బ్రహ్మం, అంకిత, డీ.ఎన్.టి.ఎల్.ఎన్. ఎన్జీవో రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్, కొల్లూరు హరికృష్ణ, ఫ్లెబోటమీ, శంషాబాద్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన
# మున్సిపల్ కమిషనర్



మన సాక్షి గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారికి గద్వాల మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జానకిరామ్ ఎమ్మెల్యే గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ఉచిత పంపిణీ కోసం
# 34 కేంద్రాలు.. హెచ్ఎండిఏ..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 22 హైదరాబాద్ దేశవ్యాప్తంగా మరికొద్ది రోజులలో గణపతి ఉత్సవాలు మొదలుకానున్న నేపథ్యంలో ప్రకృతిని కాపాడడానికి మట్టి గణపతులనే పూజించాలని హెచ్ఎండిఏ ప్రజలకు పిలుపునిచ్చింది. ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా వేలాది మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు హెచ్ఎండిఏ తెలిపింది. హైదరాబాదు నగర వ్యాప్తంగా దాదాపు 34 కేంద్రాల్లో ఈ మట్టి గణపతులు పూర్తిగా ఉచితంగా అందజేయనున్నట్లు పేర్కొంది. నగర వ్యాప్తంగా ఆయా కేంద్రాల్లో ఈ నెల 24 25 26 తేదీలలో లక్ష వినాయక ప్రతిమలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు హెచ్ఎండిఏ మీడియాకు తెలిసింది. ప్రకృతిని పరిరక్షించాలని ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



## నేషనల్ హైవేపై గల డివైడర్లను తీసివేయాలనీ
# మునిసిపల్ కమిషనర్ కు వినతి

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 22 : కోరుట్ల పట్టణం లో హాజీపురా ప్రాంతంలోని అబ్దుల్ కలాం రోడ్ మలుపు వద్ద నేషనల్ హైవే డివైడర్లు స్థానిక ప్రజలకు మరియు రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు గణనీయమైన అసౌకర్యం కలిగిస్తున్నాయి.ఈ డివైడర్ల వల్ల ప్రజలు రోడ్డును దాటి వెళ్లడం ప్రమాదకరంగా మారింది.వాహనాలు అత్యవసరంగా మలుపు తీయాల్సిన సందర్భాల్లో కూడా సమస్యలు ఎదురవుతున్నాయి.ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో స్కూల్ బస్సుకు రోడ్డు ప్రమాదం జరిగి కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ ను ఢీకొనడం జరిగింది. ముఖ్యంగా స్కూల్ పిల్లలను తీసుకువెళ్ళే ఆటోలు, బస్సులు మరియు వృద్ధులు, వాహన దారులకు, అంబులెన్స్ లాంటి అత్యవసర వాహనాలకు రాంగ్ రూట్లో ప్రయాణం చేయడం వలన ఇది ఇబ్బందిగా మారింది.కావున ఈ డివైడర్లను తీసివేసే అవకాశం గురించి పరిశీలించి, రహదారిపై ప్రయాణించే ప్రజల భద్రతకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుట్ల %నూవీజ% డైరెక్టర్ అబ్దుల్ వాసిద్, 2వ వార్డ్ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీహాజీపురా నివాసి అబ్దుల్ ముస్బిత్ (ముజ్జు) లు మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు.



# మార్వాడి గో బ్యాక్ బంద్ విజయవంతం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 22 హైదరాబాద్ మార్వాడి గో బ్యాక్ నినాదంతో శుక్రవారం బందుకు పిలుపునిచ్చిన పలు సంఘాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాలానగర్ జీడిమెట్ల సూరారం పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో తెలంగాణ శ్యామ్ ను పోలీసులు అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ బంద్ నేపథ్యంలో పలువురిని ముందుగానే పోలీసులు అదుపులోకి తీసుకొని ఎటువంటి అల్లర్లు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. బాలానగర్ చింతల్ షాపూర్ జీడిమెట్ల సూరారం ప్రాంతాలలో పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు.



# భవానీమాత ఆలయ అభివృద్ధికి జర్నలిస్టు కేపీ విరాళం

ఫరూఖ్‌నగర్, ఆగస్టు 23 (మన సాక్షి గొంతుక):ఫరూఖ్‌నగర్ మండలంలోని పురాతన ఎలికట్ట అంబా భవానీమాత దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేపీ) పాల్గొని రూ.21 వేల విరాళం ప్రకటించారు. ఆలయానికి సేవ చేసే అవకాశం దక్కడం తన అదృష్టమని, భవానీమాత కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమని ఆయన అన్నారు.తరువాత మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డి జర్నలిస్ట్ కేపీని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



# రెండో విడత పనుల జాతర కార్యక్రమం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం లోని పలు గ్రామాల్లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన క రెండవ విడత " పనుల జాతర " కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.జిల్లా అధికారి డి.ఆర్.డి.ఓ రఘువరన్ మాట్లాడుతూ మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో బర్రెల షెడ్, గొర్రెల షెడ్, పౌల్ట్రీ షెడ్,ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్,గుంతలు మొదలగు పనుల నిర్మాణం పూర్తి అయిన వాటిని ప్రారంభించం అన్నారు. కొత్త గా నిర్మాణం చేపట్టే వాటికి భూమి పూజ చేసి తర్వాత గ్రామ సభ నిర్వహించి "పనుల జాతర"లో మంజూరీ కాబడిన పనుల వివరాలు అడిగి తెలుపుసుకున్నారు కొత్త గా పనుల మంజూరీ కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అత్యధిక పని చేసిన వారి నుండి ఒకరికి దివ్యాంగుల ఒకరికి మల్టీ పర్పస్ వర్కర్ ఒకరికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,ఎస్. రామ్ రెడ్డి,గొల్లపెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి,రఘువరన్ డి.ఆర్.డి.ఓ జిల్లా,పి.సురేష్ రెడ్డి,మండల పంచాయతీ అధికారి,అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు,శ్రీ వెంకట రమణ, అధికారి,యం.వేణు,ఏపీవో, సాంకేతిక సహాయకులు గోపి రాజేందర్,గంగరాధ, పంచాయతీ కార్యదర్శులు, ఆశాలు మేట్ లు,అన్ని విభాగాల గ్రామ స్థాయి అధికారులు,లబ్ది దారులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

## సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం



మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, ఆగస్టు 22. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ లోని సివిల్ కార్యాలయం సమీపంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం శుక్రవారం మాట్లాడుతూ...సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు గత పది సంవత్సరాలుగా బి ఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు పెంచలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోవడం లేదని( ఎస్ సి సి డబ్ల్యు యు – ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పోరాటాల ఫలితంగా కోల్ ఇండియా యాజమాన్యం హైపర్ కమిటీని ఏర్పాటు చేసిందని, కోల్ ఇండియాలో హై పవర్ కమిటీ వేతనాలు కాంటాక్ట్ కార్మికులకు చెల్లిస్తున్నారన్నారు. కానీ కోల్ ఇండియా వేతనాలు సింగరేణిలో అమలు కావడం లేదని, ఇప్పటికైనా సింగరేణిలో అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్టు కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటాను 15% చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం సీ.ఎం.పి.ఎఫ్ లెక్కలను ఆన్ లైన్ చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీ.ఎం. పి.ఎఫ్. వివరాలను ఆన్ లైన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో సింగరేణి వ్యాప్తంగా అన్ని జీ.ఎం. కార్యాలయాలు, అలాగే సింగరేణి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జి మల్లేష్, ముత్యాల వెంకటేష్, కొండపల్లి శివ, నడిగోట శంకర్, అప్పారావు, రామస్వామి, మామిడి రాజన్న, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, సూర్యనారాయణ, కృష్ణ, శంకర్, మహేందర్, తిరుపతి, రాణి, నర్సమ్మ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా పనుల జాతర



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి లో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె జాతర రెండవ విడుత కార్యక్రమలో భాగంగా కందుకూరు మండలం బాచుపల్లిలో ప్రత్యేక అధికారి ఖజా హబీబులద్దీన్,కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పనుల జాతరలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 80,000(ఎనభై వెలతో) నిర్మాణం చేసిన పశువుల సెడ్ ను మరియు 25 వేలతో నిర్మించనున్న కంపోస్టు పిట్ నిర్మాణం కొరకు ముగ్గును పోసి ప్రారంభిచిన అనంతరం. పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రూ. 2,199 కోట్ల తో పనుల జాతర కార్యక్రమం ద్వారా తెలంగాణ పల్లెల్లో లక్షకు పైగా పనులు లక్యంగా. మార్చి 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా ప్రజా ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందన్నారు. ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుంది.ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ. ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు మరియు కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి సేకరణ చెరువులు, సిసి రోడ్లు, చేపల చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమము అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమములో జాతీయ ఉపాది హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల రాములు,మాజీ సర్పంచ్ యలాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవులపల్లి క్రిష్ణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతం యుగెందర్ రెడ్డి,అనెగోని నవీన్ గౌడ్,మలగల విజయ్ కుమార్,కాటం దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్ రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మదారి రమేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి బి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.జన్మదినోత్సవం సందర్భంగా రమేష్ తన అభిమాన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా కొత్త కారును ప్రారంభింపజేసి, ఆమె చేతుల మీదుగా టెస్ట్ డ్రైవ్ చేయించడం విశేషం.

ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సీను నాయక్, సామ మహేందర్ రెడ్డి, పల్లె జంగయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా బృందం సభ్యులు సిలివెరీ సాంబశివ, వాసు బాబు, ప్రభాకర్, ఆదిల్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## నేడు మన ఆలోచన సాధన సమితి (మాస్)ఆధ్వర్యంలో

# బీసీల సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి ( మాస్) బీసీల సమావేశం శనివారం ఉదయం 10:30 గంటలకు వైష్ణవి గార్డెన్ లో బీసీల సమావేశం నిర్వహిస్తున్నామని, మన ఆలోచన సాధన సమితి (మాస్) కార్యనిర్వహకులు పోలోజి చారి ఒక ప్రకటనలో తెలిపారు

ఈ సమావేశానికి మాస్ రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగరావు, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరై, సామాజికపరంగా, రాజకీయపరంగా, చైతన్యం కావలసిన ఆవశ్యకతను బీసీ నాయకులు వారి అమూల్యమైన సందేశాలను వివరిస్తారని ఆయన అన్నారు.ఈ సమావేశానికి బీసీ కుల సంఘాలు, మేధావులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు పాల్గొని ఐక్యతను చాటి జయప్రదం చేయాలని తెలిపారు.



### గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఘనంగా కమతం జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలో గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు జగదీశ్ రెడ్డిని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎడవల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి కొత్త నాగరాజు, కోశాధికారి బోయపల్లి సైదులు గౌడ్,ప్రచార కార్యదర్శి వద్దిరెడ్డి శివారెడ్డి,కార్యవర్గ సభ్యులు ఐతరాజు నాగరాజు,ముష్టిపల్లి లింగస్వామి,పోలేపల్లి శేఖర్, దాము యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.



### అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

# చేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామపంచాయతీలో శుక్రవారం నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పోలు బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాస పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలంలోని కొప్పోలులో గల బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాసం ఐదవ శుక్రవారం సందర్భంగా వేదాగమ పండితులు అన్నేపర్తి శివాజీ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష రుద్రాభిషేకాలు,పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇల్లకి భూమిపూజ చేసిన మండల

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి..

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం బొంకూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన ప్రొసిడెంట్ కాపీలను గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం నేడు బొంకూర్ గ్రానికి చెందిన లబ్ధిదారులకు ప్రొసిడెంట్ కాపీలను అందజేసి వారి నూతన గృహ నిర్మాణానికి ముగ్గు పోసి ఇంటి నిర్మాణం ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి.ఇందిరమ్మ ఇల్లు తమకి రావడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ మాజీ సర్పంచులు రెవెళ్ళ సత్యనారాయణ గౌడ్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అవునూరి శ్రీధర్ నాయకులు ములకాల శ్రీనివాస్ తాడూరు సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాస సాగర్ కార్యదర్శి కనక లక్ష్మి హౌసింగ్ ఏఈ శ్రీకాంత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర” కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా నర్వాయిపెట్మంచిర్యాల జిల్లా లోని బెల్లంపల్లి నియోజకవర్గం, నేన్నెలా మండల్ నార్వాయిపేట్ లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాను సారాం పనుల జాతర కార్యక్రమాన్ని అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్లసోమారం మాజీ ఎంపీటీసీ దాగం రమేష్, డీసీసీ సభ్యులు లావుద్య.రమేష్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి కోసం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే పనుల జాతర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గ్రామాల్లో మట్టి రోడ్లు, సీసీ రోడ్లు, పశుపాకలు, పాఠశాలల మరమ్మతులు,కోళ్ల షెడ్లు వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడమే దీని ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారులఇందులో భాగంగా ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పనికి హాజరైన కూలీలను సన్మానించారుమెట్ పల్లి గ్రామ%శీ% లో రైతు బోర్ల కుంట రాజమొగిలి నూతనంగా నిర్మించిన పౌల్ట్రీ ఫామ్ ను రెబ్బేన్ కట్ చేసి ప్రారంభించారు నార్వయిా పెట్ గ్రామ%శీ% లో పాత్తే బానేష్ అనే రైతుకి నూతన మేకల షేడ్ గ్రామ%శీ% లో ఇంకుడు గుంతలు లేని వారికి నూతనంగా ఏర్పాటు చేయటం కొరకు ముగ్గు వేసి పనిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల అపి ఓ నరేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ మధుకర్, టీఏ హేమలత ఫీల్డ్ అసిస్టెంట్ ఇస్లవత్ శంకర్ జగ్మల్ నాయక్, సితార%శీ%, పాల్తే లాలు, కెలోత్ రాజు, పాల్తే రాజు,పాల్తె బానేశ్, ధరావత్ లాక్య ,గ్రామ ప్రజలు , మహిళలు ,గ్రామ పంచాయతీ సిబ్బంది గారు పాల్గొన్నారు





### వీడియో ఆడియోను ప్రారంభించిన

# మాజీ మంత్రి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము ప్రజలకు కనులవిందు చేసే ఉత్తేజపరిచే స్వరాలు బిఆర్ఎస్ క్యాడర్ ను చైతన్యము మరియు భరోసానిచ్చే వీడియో, ఆడియోను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గము పరిధి జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రముఖ పాత్రికేయులు ఎన్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, సీనియర్ నాయకులు వెంకటరాజి రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ సౌజన్యంతో మహేశ్వరం నియోజకవర్గంలో కార్యకర్తలకు భరోసా నిచ్చే విధంగా, సబితమ్మ ఒక దేవత లాగా మహేశ్వరం నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడుతూ ప్రముఖ గాయకురాలు. ప్రభ పాడిన మహేశ్వరం గడ్డమీద సబితమ్మ అంటూ మొదలైన మధురమైన గానము యొక్క ఆడియో వీడియోను నియోజవర్గం కార్యకర్తలు నాయకులు నడుమ కరతాళ ధ్వనుల మధ్య సాదరంగా లాంచ్ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి ఈ యొక్క ఆడియో వీడియో యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా మ్యూజిక్ డైరెక్టర్ వేణుని సింగర్ ప్రభ ని శాలువా, మెమొంటతో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు రాష్ట్ర నాయకులు డివిజన్ నాయకులు కార్పొరేషన్ నాయకులు మున్సిపాలిటీ నాయకులు మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళా నాయకులు సోషల్ మీడియా వింగ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం వంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. తాజాగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలంలోని ఆరుట్ల లోయపల్లి జాపాల తాళ్లపల్లి గూడ చిత్తాపూర్ తదితర గ్రామాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు రూ 5,91,000 ల విలువైన చెక్కులను ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంగల్ల యాదయ్య, జిలమోని సత్తయ్య, ఎండి సలాం, కావలి శ్రీనివాస్, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్ , ఓరుగంటి మహేష్ గౌడ్,ఓరుగంటి లింగమయ్య గౌడ్, దండేటికార్ మహేందర్ ,మాధగోని శివశంకర్, వింజమూరు యాదగిరి రెడ్డి ,రావుల భాషయ్య, సోప్పరి దశరథ, దాసరమోని రమేష్, జిలమోని పాండు, యశమోని శేఖర్ ,కాస గణేష్, పంబాల బుగ్గరాములు, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి ,మాణిపాటి వెంకటేష్ ,బుట్టి జంగయ్య ,బీరుమల్లేష్, ఆడెపు మధు ,రావుల నాగరాజు ,సింగారం సుమన్, మంతని పరమేష్, మేగవత్ లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### మంత్రి శ్రీధర్ బాబును బాలాపూర్ ఉత్సవాలకు ఆహ్వానించిన పారిజాత నరసింహారెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరిగే.. గణేష్ ఉత్సవాలకు రావాలని మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ....బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి మరియు రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, నాయకులు ఎల్మెటి అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




### పనుల జాతరలో శంకుస్థాపనలు,

# ప్రారంభోత్సవాలు



మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్ ప్రతినిధి: మహమ్మదాబాద్ మండలంలో శుక్రవారం పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పలు గ్రామాలలో పర్యటించి, అభివృద్ధి పనుల జాతరలో భాగంగా శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గాదిర్యాల్ గ్రామంలో క్యాపిటల్ షెడ్ను ప్రారంభించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. మొకర్లాబాద్ మరియు ముందలి తాండలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు మరియు పశువుల షెడ్ను ప్రారంభించారు. పాత ఎమ్మార్వో కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు రూ. 6 కోట్ల 79 లక్షల 50 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. షేక్ పల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మరియు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, అడిషనల్ పి.డి.డిఆర్డిఎ శారదా,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, వైస్ ఎంపీపీ రాధారెడ్డి, ఏఈలు ముతిన్, రామకృష్ణ, మాజీ మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఈసా బస్రావి, రహీం, డి. విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.




## పనుల జాతరలో భాగంగా పశువుల పాకకు భూమి పూజ

మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్ ప్రతినిధి: మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో భాగంగా పశువుల పాకకు ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ, ఎంపీడీవో నరేందర్ రెడ్డి,పంచాయతీ ఏఈ ముతిన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ, ఏపీవో హరిచంద్రుడు, టి.ఏ. రాజేందర్, ఎఫ్.ఎ. బంటు కేశవులు, మాజీ కోఆప్షన్ మెంబర్ ఈసా బస్రావి, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ భీమయ్య, కృష్ణయ్య, లబ్ధిదారురాలు జె. భారతి బాయి తదితరులు పాల్గొన్నారు.



## సేవ్ హైదరాబాద్ అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: ఆకుల శ్రీవాణి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ... సేవ్ హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అన్నారు.ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలపడం తమ హక్కు అని,అక్రమ అరెస్టులతో బిజెపి కార్యకర్తలను ఎవరూ భయపెట్టలేరని శ్రీవాణి స్పష్టం చేశారు.కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తే తప్ప ప్రజా సమస్యలకు పరిష్కారం రాదని,రాబోయే రోజుల్లో బిజెపి పోరాటాలను మరింత ఉదృతం చేస్తామని శ్రీవాణి హెచ్చరించారు.



## మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన స్టాలిన్ నర్సింలు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు,ఆగస్టు 22 మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో, అంగన్వాడి కేంద్రాలలో పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి, పుట్టినరోజు సందర్భంగా, చేగుంట గ్రామవాసి స్టాలిన్ నర్సింలు గర్భిణీలకు రోగులకు అంగన్వాడి పిల్లలకు, పండ్లు బ్రెడ్లు చాక్లెట్స్ అందజేశారు, ఈ కార్యక్రమంలో స్టాలిన్ నర్సింలు , చౌదరి శ్రీకాంత్, మేకల రవి, చాన్ పాషా, జావిద్, రాజు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు

## గుర్రంపోడులో మార్వాడి గో బ్యాక్ బంద్ కార్యక్రమం




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఓయూ జేఏసీ విద్యార్థుల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మార్వాడీ గో బ్యాక్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్, మొబైల్, హార్డ్వేర్, గోల్డ్ స్మిత్ వ్యాపారులు మార్వాడి గో బ్యాక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించి మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో దుకాణాల వ్యాపారులు మోపూరి ఆచారి,వద్దిరెడ్డి సత్యం రెడ్డి, బొడ్డుపల్లి జగదీష్,పులకరం కృష్ణ, వడ్డేగోని మల్లేష్ గౌడ్,శ్రీకాంత్ చారి,శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి హటావో తెలంగాణ బచ్చావో





మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా శుక్రవారం ఉదయం పలు వ్యాపారస్తులు ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఇందిరాల రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మడుపు వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో సాగర్ హైవే, మంచాల రోడ్డు, పాత బస్టాండ్ రోడ్డు లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీని మార్వాడి హటావో తెలంగాణ బచ్చావో, గో బ్యాక్ మార్వాడి సేవ్ తెలంగాణ అంటూ, నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా ర్యాలీతో వచ్చి ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా మడుపు వేణుగోపాలరావు మాట్లాడుతూ నార్త్ ఇండియా నుంచి ఇక్కడకు వచ్చి తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని, గోమాత సంరక్షణ పేరిట గోపేడా గోమూత్రం నెయ్యి పాల వ్యాపారం చేస్తూ ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థానిక ప్రజలను మోసం చేస్తున్నారని, స్థానికంగా ఉన్న గుడిలలో కూడా బ్రాహ్మణులను అక్కడి నుంచి తీసుకొచ్చి ఇక్కడ పూజలు చేయిస్తున్నారని, హిందూ మతం పేరుతో ఇక్కడ వ్యాపారం చేస్తూ ఇక్కడున్న స్థానికులను వ్యాపారం చేయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మార్వాడీలు అన్ని వ్యాపారాలకు విస్తారిస్తున్నారని, వాళ్ల మనుషులకే ఉద్యోగాలు ఇస్తున్నారని, ప్రజలకు నాసిరకం వస్తువులు అమ్ముతున్నారని పేర్కొన్నారు. మార్వాడి లకు వ్యతిరేకంగా బంద్ కు మద్దతుగా ఇబ్రహీంపట్నం లోని వ్యాపారులైన కిరాణా, వస్త్ర,వర్తక,స్వర్ణకార, విశ్వబ్రాహ్మణ, ఇతర వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రు రఘుపతి, భర్తకి జగన్, ఆమదాల యాదగిరి, బండి మహేష్, ఆబేద్ ,షబ్బీర్ ,వర్తక సంఘం అధ్యక్షుడు కిరణప్ప ,మొబైల్ సంఘం నాయకులు సాగర్ యాదగిరి, విశ్వకర్మ సంఘం సభ్యులు శ్రీనివాస్, విక్రమ్ చారి, వీరాచారి, హాస్టల్ అసోసియే నాయకులు శ్రీనివాస్, రవి, రామకృష్ణ ,మహేష్ ,గౌడ సంఘం నాయకులు శివకుమార్ వేణుగోపాల్ గౌడ్, శ్రావణ్ కుమార్ ,వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు బెల్లం పాండు గుప్త తో పాటు ఇంపారడైజ్ వస్త్ర వ్యాపారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలి:



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా నాణ్యమైన విద్యుత్ వైర్లను ఉపయోగించాలని, అతుకులు కలిగిన వైర్లను, పాత వైర్లను వాడ వద్దని ఆయన అన్నారు.మండపాల వద్ద విద్యుత్ సమస్యలు ఏర్పడితే అధికారులకు తెలియజేయాలని అన్నారు.ఎల్టీ, హెచ్టి విద్యుత్ లైన్ల కింద మండపాలను ఏర్పాటు చేయవద్దని, అత్యవసర సమయాల్లో 1912 నెంబర్ ఫ్యూస్ ఆఫ్ కాల్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.నిమజ్జన సమయంలో విద్యుత్ అధికారులకు ముందస్తు సమాచారం అందించి అధికారులకు సహకరించాలని అన్నారు.



## ఎల్లమ్మ తండ ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన తెలంగాణ బంజారా క్రాఫ్ట్ కౌన్సిల్ సభ్యులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల: రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఎల్లమ్మ తండా గ్రామ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు తెలంగాణ బంజారా క్రాఫ్ట్ కౌన్సిల్ సభ్యులు నార్ని విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై, పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంజారా పిల్లలకు చిన్నప్పటి నుండి బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన కలలను నేర్పించుటకు కృషి చేస్తామని,ఒక విద్యా వాలంటరీ నియమిస్తామని, డిజిటల్ తరగతులు నిర్వహణకై కంప్యూటర్ ల్యాబ్, ఒక ఇన్స్పెక్టర్ ని కూడా నియాకం చేయుటకు కృషి చేస్తామని, అలాగే ప్రభుత్వ పాఠశాలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బంజారా క్రాఫ్ట్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి అర్జున్ నార్ని, మీనా అప్పేధర ఉషా సర్వారాయుడు, మీనాక్షి నిర్మల, వసంత్ కుమార్, నివేదిత, సరోజ్ భుజాని వారి బృందం దాదాపు 40 మంది, ట్రైబల్ టీచర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, నీడిల్ క్రాఫ్ట్ సభ్యులు కేతావత్ లక్ష్మీబాయి, పద్మనాయక్, అనసూయఅంగూరి, నీడిల్ క్రాఫ్ట్ లో పనిచేస్తున్న గ్రామానికి చెందిన 150 మంది మహిళలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులుమల్లికార్జున్, ఉపాధ్యాయులు పద్మ రాణి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,"లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే విధానంలో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఒక పద్ధతి, ఒక ప్రణాళిక ప్రకారం చెక్కులు మంజూరు చేసేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటి స్పష్టత లేకుండా, ఏ నిష్పత్తి ప్రకారం చెక్కులు ఇస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచిపోయినా ఇంకా ప్రజలకు తగిన సమాచారం ఇవ్వలేదు. కనీసం ఇకనైనా ప్రభుత్వం ఒక పద్ధతి, ఒక నిష్పత్తి ప్రకారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ ద్వారా యువతికి అసభ్యకర మెయిల్స్ పంపి వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా మందమర్రిమందమర్రి పట్టణంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని నకిలీ ఈమెయిల్ ఐడి ద్వారా అసభ్యకర, అశ్లీల సందేశాలు పంపిస్తూ మానసికంగా వేధిస్తున్న ఒక వ్యక్తిని మందమర్రి పోలీసులు అరెస్ట్ చేశారు.మందమర్రి పట్టణానికి చెందిన ఒక యువతి, ప్రస్తుతం ఇంటి నుండి (వర్క్ ఫ్రమ్ హోమ్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆమెకు మార్చి 2025 నుండి, గుర్తు తెలియని వ్యక్తి ఒక నకిలీ ఈమెయిల్ ఐడి సృష్టించి, ఆమె స్నేహితులను ట్యాగ్ చేస్తూ, పదేపదే అసభ్యకరమైన మరియు అశ్లీలమైన సందేశాలు పంపుతూ తీవ్రంగా వేధించడం ప్రారంభించాడు. ఈ వేధింపులు రోజురోజుకు ఎక్కువవడంతో, బాధితురాలు తేది 07.06.2025 నాడు మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు, మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం, మందమర్రి సిఐ శ్రీ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నకిలీ ఈమెయిల్ ఐడి మూలాలను గుర్తించి, ఈ నేరానికి పాల్పడింది హైదరాబాద్‌కు చెందిన నెల్లి నిఖిల్ బాబు అని నిర్ధారించి

నిందితుడిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని మందమర్రికి తరలించి విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సిఐ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు గతంలో హైదరాబాద్‌లో పనిచేస్తున్నప్పుడు నిందితుడు నిఖిల్ బాబు ఆమె సహోద్యోగి. అతను బాధితురాలిని ప్రేమిస్తున్నానని చెప్పగా, ఆమె తిరస్కరించింది. ఆ కోపంతో ఆమెపై పగ పెంచుకుని, ఆమె ప్రతిష్టకు భంగం కలిగించాలనే దురుద్దేశంతో ఈ నీచమైన చర్యకు పాల్పడ్డాడు.నిందితుని వివరాలు: పేరు: నెల్లి నిఖిల్ బాబు తండ్రి పేరు: శేఖర్ బాబ వయస్సు: 29 సంవత్సరాలు వృత్తి: పాలసీ అడ్వైజర్, స్టార్ హెల్త్, ప్యారడైజ్ బ్రాంచ్, హైదరాబాద్ చిరునామా: కృష్ణ నగర్, మౌలాలి, సికింద్రాబాద్.మహిళల భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆన్‌లైన్‌లో వేధించే వారిని ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని సిఐ శశిధర్ రెడ్డి హెచ్చరించారు.



## రామకృష్ణాపూర్ లో వెలిసిన

# అమ్మవారి విగ్రహం



మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, ఆగస్టు 22.రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే వన్ మోరీ సమీపంలో అమ్మ వారి విగ్రహం వెలువడంతో స్థానికులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున వెళ్లి అమ్మవారి విగ్రహాన్ని శుక్రవారం సందర్శించారు.గత సంవత్సరం క్రితం నుండి ఆర్కే వన్ మార్కెట్ ప్రాంతంలో అమ్మవారు ఉన్నట్లు మహిళ భక్తురాలు కు అమ్మ వారు కలలోకొచ్చి చెప్తున్నట్లు స్థానికులు అంటున్నారు. శుక్రవారం అమ్మ వారి భక్తురాలు దుర్గా మాతను నెలకొల్పే ప్రాంతంలో అమ్మవారు ఉన్నట్లు తెలుపడంతో స్థానికులు, పూజారి గోల సాయినాథ్ వెళ్ళి చూడడం జరిగిందని, అమ్మవారి విగ్రహం ప్రత్యక్షమై వెలసినట్లు వారు తెలుపుతున్నారు.అమ్మవారి విగ్రహం వెలువడడంతో పట్టణంలోని ప్రజలు విగ్రహాన్ని తిలకించేందుకు భారీగా తరలి వచ్చారు. అమ్మవారికి గుడి నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించేలా చొరవ తీసుకుంటామని స్థానిక నాయకులు కంబగోని సుదర్శన్ గౌడ్ తెలిపారు.




## మద్యం తాగి అసభ్యకర నృత్యాలు

# అన్యమతస్తులను కించపరచవద్దు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:హైదరాబాద్ గ్రీన్ ఫారం సిటి పోలీసు స్టేషన్ పరిదిలోని మీరా?న్ పేట్ గ్రామమలో వినాయక మండపాల నిర్వహకులు సంబదిత శాఖల అధికారులతో గ్రీన్ ఫార్మాసిటీ సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు హాజరై,మండప నిర్వహకులతో మాట్లాడుతూ ముందుగా ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేసిన ప్రదేశం, నిమర్జనం తేదీ తదుపరి పూర్తి సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహిస్తున్న వెబ్ సైట్ నందు నమోదు చేసుకొని స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు. వర్షాలు పడుతున్నాయి మండపాలకు ఏర్పాటు చేసిన విధ్యుత్ విషయంలో జాగ్రతలు తీసుకోవాలని, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఎలాంటి దొంగతనలు జరగకుండా చూడాలని,నిర్వాహకులు మండపాల వద్ద ఎప్పుడు కనీసం ఇద్దరు వ్యక్తులైన ఉండేటట్లు వాలెంటీర్లను నియమించుకోవాలని, విద్యార్థులకు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తక్కువ శబ్దం వచ్చే స్పీకర్లు వాడలాని, అగ్ని ప్రమాదం జగరిగితే ముందస్తుగా బకెట్లలో నీరు ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి అసభ్యకర నృత్యాలు, అన్యమతస్థులను కించపరిచే ప్రసంగాలు చేయకూడదని సూచించారు.ఈ సమావేశంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటి సీఐ బి సత్యనారాయణ, ఎస్సై లు జి సైదులు, కె వంశీ సిబ్బంది పాల్గొన్నారు.



# జానపద కళలను పరిరక్షించాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జానపద కళలు,సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు జి.కృష్ణ అన్నారు.శుక్రవారం జనగామ గణేష్ వాడలో జరిగిన ప్రపంచ జానపద దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అభినందన కల్చరల్ సోసైటీ అధ్యక్షులు అయిలా సొమనర్సింహచారి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జాతికి జీవనాళికైనా జానపద కళ కాపాడుకోవాలని,మరుగున పడుతున్న కళలను కళారూపాలను వెలికి తీసి భద్రపరిచి ఈనాటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనా ఉందని అన్నారు.జానపద కళలు జాతి సంపదగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెట్లోజు సోమేశ్వరా చారి,లగిశెట్టి ప్రభాకర్,పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం,చిలుమోజు సాయికిరణ్,గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,రంగరాజు ప్రసాద్,గొలుసుల ఎల్లయ్య, అంబాల శ్రీనివాస్ గౌడ్,గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## చేగుంట మండల కేంద్రంలో

# ఎస్ జి ఎఫ్ మండల క్రీడలు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 22 మెదక్ జిల్లా చేగుంట మండల క్రీడల సమావేశం ఎంఈఓ నీరజ అధ్యక్షతన మానవ వనరుల కేంద్రం నందు జరిగినది. ఎస్ జి ఎఫ్ మండల క్రీడలు అండర్ 14, అండర్ 17, బాల బాలికల క్రీడలు చేగుంట మోడల్ స్కూల్ నందు నిర్వహించడం జరుగుతుంది . బాలికలకు 29-08-2025 బాలురకు 30-08-2025 నాడు జరుగుతాయి. ఈ క్రీడల్లో పాల్గొని టీమ్ ఎంట్రీస్ 26-08-2025 సాయంత్రం 4 గంటల వరకు పిడి శారద జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చేగుంటకు పంపగలరు. ఏజ్ గ్రూప్ అండర్ 14లో పాల్గొనేవారు 1/1/2012. అండర్ 17 లో పాల్గొనేవారు 1/1/2009 తర్వాత జన్మించి ఉండాలని వారు తెలిపారు కార్యక్రమం లో ఎంఈఓ తో పాటు వివిధ పాఠశాల ల పి డి,లు పీ ఇ టీ లు,పాల్గొనడం జరిగింది

# డెంగీ జ్వరాలను అరికట్టాలి...

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్తు అధికారికి మరియు తహసీల్దార్ కి ప్రతినిధి బృందం వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు మాట్లాడుతూ వానాకాలం సీజన్లో దోమలు విపరీతంగా పెరిగిపోయి పారిశుద్ధ్య లోపించి డెంగీ జ్వరాలు వచ్చి ప్రజలు బాధ పడుతున్నారని అనేకమంది గ్రామాలలో అనారోగ్యం పాలవుతున్నారని కనుక జిల్లా అధికారులు మండల అధికారులు వైద్య సిబ్బందిని పంపించి డెంగు మలేరియా టైఫాయిడ్ ఇతర రకాలైనటువంటి జ్వరాలని అరికట్టి ప్రజలను ఆదుకోవాలని చెప్పి డిమాండ్ చేశారు.అదేవిధంగా రైతాంగానికి ఈ వ్యవసాయ సీజన్లో నానో యూరియా యూరియాను రాష్ట్ర ప్రభుత్వం అధికార వర్గం తక్షణమే అందించకపోవడం వలన రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని ఒక యూరియా బస్తా కొంటే మరొక గుళికల ప్యాకెట్ కొనాలని నిబంధన పెట్టి రైతులని ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని షరతులు లేకుండా సకాలంలో యూరియాని సప్లై చేసి పంటలు దిగుబడి రావటానికి ఆలస్యం లేకుండా అందించాలని చెప్పి పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రతినిధి బృందం తాసిల్దార్ యం పి డి ఓ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా డివిజన్ నాయకులు పాశం అప్పారావు కొండా వెంకటేశ్వర్లు ఇరుగు పుల్లారావు(ప్రజా గొంతుక న్యూస్(ఆర్ సి) రిపోర్టర్) తదితరులు పాల్గొన్నారు.



## సుబ్లేడు గ్రామంలో

# షోయబుల్లాఖాన్ 77వ వర్ధంతి

తిరుమలయపాలెం (మన సాక్షి గొంతుక )ఆగష్టు 22 సుబ్లేడు గ్రామంలో సుబ్లేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో షోయబుల్లాఖాను 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మండల సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే షోయా బుల్లాఖాన్ ఒక చరిత్ర ఉందని నైజాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి హిందూ పత్రిక ద్వారా నైజాము ఆగడాలను ఎండగట్టిన పత్రిక యోధుడు సోయాబుల్లాఖానని అలాంటి చరిత్రకారుడు గ్రామంలో జన్మించటము మన అందరి అదృష్టం అని ఈ సందర్భంగా కొనియాడారు అదేవిధంగా ఆయన స్ఫూర్తితోనే రాబోయే కాలంలో అన్యాయానికి అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతూ యువత ముందుకు రావాలని ఒక మంచి సమాజాన్ని నిర్మించుకోవటానికి అందరూ భాగస్వామ్యం కావాలని మహానుభావుల యొక్క జీవిత చరిత్రను చదువుకొని వారు అడుగుజాడల్లో నడుస్తూ కుటుంబానికి సమాజానికి మంచి పౌరులుగా గుర్తింపు పొందుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని మహానుభావుల వర్ధంతిలో జయంతులు ఘనంగా నిర్మించుకొని వారి సేవలను కొనియాడుతూ ముందుకు పోవాలని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి అధ్యక్షులు భూక్య వీరన్న సాధన సమితి ప్రధాన కార్యదర్శి వసపొంగు వీరన్న గండమల్ల సుందర్ పోలేపంగు బాలరాజు కంచెం వీరన్న గుంజ యలమంద ఎల్ఐసి సత్యం మెట్టు ఆంజనేయులు తాళ్ల మల్లయ్య సత్యనారాయణ మెట్టు మధు భూక్య సతీష్ గంధసిరి శ్రీను మోటమర్రి లింగయ్య కంచెం వీరన్న మెట్టు వెంకన్న తదితరులు పాల్గొని జయప్రదం చేశారు సత్యనారాయణ మరియు రామసాయం నరేష్ రెడ్డి మాజీ సర్పంచి మందడి ఇజ్రాయిల్ కే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## ఇంకుడుగుంతలు

# ప్రారంభం

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో పెద్దపులి నాగారం గ్రామంలో.. మహేశ్వరం మండల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ....వర్షాకాలంలో పడుతున్న ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదని మహేశ్వరం నియోజకవర్గం గాజులపల్లి నరసింహ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పనుల జాతర - 2025లో ఇంకుడు గుంతలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలను కోరారు కేఎల్ఆర్.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు సహా మౌలిక సదుపాయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కిచ్చెన్న కోరారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2199 కోట్ల రూపాయల లక్ష పనులకు పైగా శ్రీకారం.పనుల జాతరతో.. ప్రజలకు ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తోందని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జలసంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరుగుదల, గ్రామీణ రోడ్లు, కమ్యూనిటీ టాయిలెట్స్ సహా వివిధ పనుల జాబితాను పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని... అందుకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ వాట్సాప్ లో మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



## అంగన్వాడి కేంద్రాన్ని ప్రజలకు

# అంకితం చేశారు

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్, తెలంగాణ గడ్డి డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ (టి జి డి డి సి ఎఫ్) చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కలిసి అంతర్గం మండల పరిధిలో నిర్మితమైన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రజలకు అంకితం చేశారు.ఈ అంగన్వాడీ కేంద్రం. ఈ జి ఎస్. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించబడింది. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల పోషకాహార అవసరాలు తీర్చడంలో, స్త్రీలకు సదుపాయాలు కల్పించడంలో అంగన్వాడీలు కీలకపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే ఈ సందర్భంలో పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ -%“ప్రతి గ్రామంలో స్త్రీలు, చిన్నారులు సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు పొందేలా కృషి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రామగుండం నియోజకవర్గంలో ప్రతి అర్హమైన గ్రామానికి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక వసతులు, విద్యా అవకాశాలు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నాము” అని తెలిపారు.అదే విధంగా,. టి జి డి డి సి ఎఫ్.చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ“అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ అభివృద్ధిలో ముఖ్యమైన భాగం. చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషకాహారం వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టి, ప్రభుత్వం ద్వారా సమగ్ర సహకారం అందించేందుకు కృషి చేస్తాము” అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే, చైర్మన్ అభినందించారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని

## అవగాహన కల్పిస్తున్న సిఐ జె హనుమంతు



ఆగస్టు 22 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రం లో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ హనుమంతు మాట్లాడుతూ, ఆత్మకూర్ మండలం,మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ఉన్న యూత్ కమిటీ సభ్యులకు,గ్రామ పెద్దలకు, వివిధ పార్టీల నాయకులకు తెలుపునది ఏమనగా, వినాయక ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహాలు నిలిపేవారు స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతి తీసుకోవాలని అన్నారు,అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు, నిపుణులతో మండపాన్ని నిర్మించే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నప్పుడు షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి, ఆమ్లిఫైర్ సౌండ్ పరిమితికి మించి వాడకూడదు,డీజే లాంటి సౌండ్ బాక్స్ లకు పర్మిషన్ లేదు,భక్తులకు క్యూలైన్లు ఏర్పాటు చేయాలి, తప్పనిసరిగా ప్రతిమండపంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి,అనుమాన స్పదంగా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందివ్వాలి,ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల నాయకులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా బిజెపి నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి,శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మజ్జిగ నరేష్, ఎస్ఐ లు సైదులు,కేశవరెడ్డి, స్టేషన్ రైటర్ రామచంద్రయ్య, వివిధ పార్టీల నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,




## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్
# ప్రజాపంథా ఆధ్వర్యంలో

మన //సాక్షి// గొంతుక //గోదావరిఖని/ గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ జరిగింది ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కట్ట రమ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా వైఫల్యం చెందింది. బీహార్ లాంటి రాష్ట్రంలో 60 లక్షల ఓట్లను తీసివేసి బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికలు జరిగేటట్లు బిజెపి జేబు సంస్థ లాగా భారత ఎన్నికల కమిషన్ పనిచేస్తున్న పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రధాన ప్రతిపక్ష నేత లేవనెత్తున ప్రశ్నలకు కూడా భారత ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పకుండా దాటవేత, బెదిరింపుధోరణితో ఎన్నికల కమిషన్ పాల్పడుతున్నది. పోలైన ఓట్లకు ఉన్న ఓట్లకు లక్షల సంఖ్యలో తేడాలు కనిపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పై ఎన్నికల నిర్వహణపై పూర్తిగా నమ్మకం కోల్పోయిన పరిస్థితి ఉన్నది. ఈ స్థితిలో భారత ఎన్నికల కమిషన్ రాజీనామా చేయాలంటే డిమాండ్ చేస్తున్నాం. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ నంది రామయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు తోకల రమేష్, జాడి దేవరాజ్, జిందం రాంప్రసాద్, గుమ్మడి వెంకన్న, పెంద్యాల రమేష్, ఆదేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, ఈసం పెల్లి రాజేందర్, పురంశెట్టి బాబు, పుల్లూరి నాగభూషణం, గూడూరి వైకుంఠం, బుషిపాక దేవయ్య, చిలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు తో
# ముచ్చటించిన మీడియా మిత్రులు



తిరుమలాయపాలెం ఆగస్టు 22 (మన సాక్షి గొంతుక )తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం పరిసర ప్రాంతంలో గల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో ఆయనతో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ తిరుమలాయపాలెం మీడియా ప్రతినిధులు పలు విషయాలు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న కొన్ని అనుభవాలను క్షుణ్ణంగా వివరించారు. పలు రాజకీయ, ప్రజా సమస్యలు, అభివృద్ధి, ప్రభుత్వ పనితీరు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. తన రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, శాసనసభ ఎన్నికల సమయంలో జరిగిన పలు ఆసక్తికర విషయాలు ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా శాయశక్తుల కృషి చేశానని తెలిపారు. నాకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్థానిక జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి దఫాలోనే నాకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నామినేటెడ్ పదవి ఇచ్చి నన్ను గౌరవించారని వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. నేను జీవితకాలం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడుతూ వచ్చే సెప్టెంబర్ లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. మీడియా మిత్రులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే బాధ్యతను ముమ్మరంగా చేపట్టాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుందని పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే దృఢ సంకల్పంతో ఉన్నదని తెలియజేశారు. రైతుల కోసం పంట సబ్సిడీలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పెన్షన్లు పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు, గిడ్డంగుల విస్తరణం ఇలా అనేక ప్రజాసంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన వివరించారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నేను ఎప్పటికీ ప్రజల మధ్యనే ఉంటానని ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నా వంతు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన చివరిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు: పసలాది సత్యనారాయణ, పప్పుల శ్రీనివాసరావు , పోలేపొంగు నాగరాజు, ఉబ్బని సుందర్రావు, గుజ్జ రామకృష్ణ, గాదరి బాబు, మేకల నాగరాజు,కూరపాటి విజయ్, గోవింద వెంకట్, కామల్ల వీరయ్య, ఏ నాగరాజు, గోవింద సురేష్, రామబ్రహ్మం, కూరపాటి ఉపేందర్, గాదరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ మాజీ సర్పంచ్ కి
# పితృ వియోగం



ఆగస్టు 22 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండలంకోరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం తండ్రి పెండెం లక్ష్మినారాయణ నేత నిన్న అనారోగ్యంతో పరమపదించారు వారి కుటుంబాన్ని కొరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు,సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్,మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, సీనియర్ నాయకులు ఎరుకల రాములు గౌడ్,కట్టెకోల చిన్న యాదయ్య గౌడ్,శ్రీరామల కృష్ణ హరి,నరకుడు బిందెల అంజయ్య, బెజ్జరబోయిన లక్ష్మణ్ ముదిరాజ్,కోల వెంకటయ్య,శివరాత్రి మహేష్ సిపిఐ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గొర్రెగుండం గ్రామంలో గ్రామపంచాయతీ భవనము, రాంపూర్ గ్రామంలో పల్లె దవాఖాన, నూకపల్లి గ్రామంలో అంగన్వాడి స్కూల్ భవనం ప్రారంభోత్సవం చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అదేవిధంగా పలు గ్రామాలలో వివిధ కారణాల చేత ఇటీవల మరణించిన వారు గొర్రె గుండం గ్రామానికి చెందిన అంజయ్య, ఓబులపూర్ గ్రామానికి చెందిన కుసుమ ఉదయ్ కిరణ్, రాంపూర్ గ్రామానికి చెందిన పారాకొండ రమేష్, జింకరాజంబాధిత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి ,వెలమ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ముత్యాల రామలింగారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, నల్ల తిరుపతిరెడ్డి, ఎడ్ల లక్ష్మణ్, శేఖర్ గౌడ్, మద్రి లక్ష్మణ్, కనకట్ల జలంధర్, మిలిటరీ శీను ,నేరెళ్ల సతీష్ రెడ్డి ,కంచర్ల లక్ష్మణాచారి, మారంపల్లి గంగాధర్ , సురేష్ , కటకం వినయ్, వెంకటేష్, ఎండి ఇమామ్, నరేష్, శరత్, మైపాల్ రావు, హనుమంతు , కంటే అరుణ్, తిరుపతి, స్వామి రెడ్డి, అనిల్, బండి రవి, మల్లయ్య,మల్లేశం, నరసింహ రెడ్డి,పోతని రవి తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే
# కాంగ్రెస్ సర్కారు ధ్యేయం



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని //మండలంలోని అంతర్గాం టి టి ఎస్, గోలివాడ, ముర్మూర్ తదితర గ్రామాలలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ సంబంధించిన సుమారు 9 కోట్ల వ్యయంతో రోడ్లు, డ్రైనేజీ, అంగన్ వాడి బిల్డింగ్స్, గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ శంకుస్థాపన చేశారుఅదేవిధంగా మండల పరిధిలోని నిరుపేదలకు ఇప్పటి వరకు 464 తెల్ల రేషన్ కార్డులు ఇవ్వగా మరో 18 మందికి తెల్ల రేషన్ కార్డులను అందించారు. అలాగే నలుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారుమండల కేంద్రంలో 10 లక్షల వ్యయంతో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే రాష్ట్ర పాడి పారిశ్రామాభివృద్ధి సహకార సమాఖ్య ఆధ్వర్యంలో 30 లక్షలతో ముర్మూర్ గ్రామంలో మినీ పాలసీతలీకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆర్భాటంగా ప్రారంభించారు. మండలంలో 35 లక్షల వ్యయంతో బల్కం మిల్క్ కూలింగ్ యూనిట్ కు శంకుస్థాపన చేశారు



# అప్తమిత్రుడి కుటుంబానికి అండగా మేము ఉంటాం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని తులేకలాన్ లో ఇటీవల ఆకస్మికంగా చనిపోయిన కోడూరు భాష కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. యాచారం మండలం చిన్నతూండ్ల జిల్లా పరిషత్ స్కూల్ లో 2000-2001లో టెన్త్ చదివిన తోటి స్నేహితులు భాష భార్య అనితకు 55వేల రూపాయలు అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ తమతో కలిసి ఇన్నాళ్లు ఉన్న భాష ఇప్పుడు తమతో లేకపోవడం బాధాకరమని అన్నారు. భాష కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యతని అన్నారు. రానున్న కాలంలో ఆయన కుటుంబానికి, పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల భాస్కర్ చారి, ఈసరి మహేందర్, గడ్డం నర్సింహ రెడ్డి, సామర్తి జగన్, అందే అమరేందర్ అనుమాండ్ల జగన్, ఎన్.రాజు, శ్యామల గణేష్, యెర్నాగి రాజు, బి. కృష్ణంరాజు, కటికపల్లి రాజు, కంకర్ల గణేష్, జక్కుల వెంకటేష్, పూజారి యాదగిరి, చేగూరి అశోక్, అంతారం ప్రభాకర్ రెడ్డి, అర్థం స్వప్న, కొంపోజు పాండు, సామర్తి యాదగిరి, పోలిశెట్టి నరేష్, దొడ్డి రమేష్, బోడ రమేష్, కె. రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆగస్టు 22 మన సాక్షి గొంతుకఆత్మకూర్ (ఎం)మండలంకూరెళ్ళ గ్రామంలో మారుపాక మల్లేశం మృతి చెందారు,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పల యాదవ్ వారి కుటుంబాని పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్,జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్,జిల్లా నాయకులు ఉప్పల నరసింహ,యూత్ మండల కార్యదర్శి నిమ్మన గోటి గణేష్,విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్,మండల నాయకులు మోతే యాదగిరి రెడ్డి,నాయకులు మోతే నందా రెడ్డి,నార్కెట్పల్లి ప్రేమ్ కుమార్, నార్కట్పల్లి ఐలయ్య, మారుపాక ముత్తయ్య,భాష బోయిన శంకరయ్య,ఉప్పల మహేష్,తదితరులు పాల్గొన్నారు,




## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం
# పనుల జాతర 2025

తిరుమలాయపాలెం ఆగస్టు 22 (మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం మండలం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గత సంవత్సరంలో మండలంలో ఈ పథకం క్రింద మంజూరైన పనులు, వాటిలో పూర్తయిన పనులు, ఇంకను పూర్తి కావాల్సిన పనులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభలు ఏర్పాటు చేయనైనది. ముఖ్యంగా పూర్తి అయిన పనులను ప్రారంభించుకోవడం, కొత్త పనులకు భూమి పూజ చేసుకొని ప్రారంభించుకోవడం లాంటి కార్యక్రమాలు చేపట్టనైనది. ఈనాటి కార్యక్రమం లో జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బి శిరీష గారు హాజరయ్యారు. దీనిలో భాగంగా వారి చేతుల మీదుగా తిరుమలాయపాలెంలో ఒక కోళ్ల ఫారం ను, అదేవిధంగా పిండిప్రోలు గ్రామంలో ఒక క్యాటల్ షెడ్డు మరియు కమ్యూనిటీ టాయిలెట్ బ్లాకు సంత ప్రదేశంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పిఆర్ ఏఈ ప్రఫుల్ , ఏపీవో నరసింహారావు , ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రాము , సుజాత , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# బీసీలను అవమాన పరుస్తున్న
## కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశం లో ఓరగంటి భార్గవ్ రామ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాట్లాడుతుబీసీలకు రాజకీయంగా ఆర్థికంగా విద్యా ఉద్యోగాలలో సమాజంలో గుర్తింపు తేవాలని బీసీ సంక్షేమ సంఘం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేస్తుంది బీసీల యొక్క పోరాటాలు చూసి బెంబేలెత్తిన రాజకీయ పార్టీలు బీసీ వాణి దేశవ్యాప్తంగా బలంగా వీస్తున్న తరుణంలో దేశవ్యాప్తంగా 60 శాతం ఉన్న బీసీలను మచ్చిక చేసుకోవాలని ఉద్దేశంతో వివిధ రాజకీయ పార్టీలు వివిధ రూపాలలో నాటకాలు ఆడుతూ బీసీ సమాజాన్ని అవమా పరుస్తున్నారు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ఒక అడుగు ముందుకేసి బీసీల సమస్యలపై అన్ని రకాలుగా వారి కోరికలను తీరుస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించడం జరిగినది దానికి అనుగుణంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేసి బీసీ జనాభాను లెక్కించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో బిల్లు పెట్టడం జరిగింది ఆ బిల్లును తెలంగాణ గవర్నర్ కి పంపి ఆర్డినెన్స్ తెప్పించడం జరిగినది అట్టి ఆర్డినెన్ను భారతదేశ రాష్ట్రపతికి సమర్పించినారు కానీ ఈ రాజకీయ పార్టీలు బీసీలతో ఆటలాడుకుంటూ బిసి రిజర్వేషన్లను రాకుండా అడ్డుకోవడంలో బిజెపి బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై అనవసరమైన రాద్ధాంతం చేస్తూ బీసీ రిజర్వేషన్లను ఇవ్వకుండా అడ్డుకుంటున్నారు వారి ఆటలు చెల్లవనే ఉద్దేశంతో ప్రతిరోజు బీసీ జపం చేస్తూ మోసపూరితమైన మాటలతో గందరగోళం సృష్టిస్తున్నారుఅన్ని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ రాష్ట్ర శాఖ ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ్ రామ్ గొల్లపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంగుడపు తిరుపతి మరియు కాళ్ల రాజయ్య ముదిరాజ్ గర్వందుల రవి గౌడ్ జలపతి ముదిరాజ్ ఆవుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు